## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ వాటా శూన్యం




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

సోమవారం 3 ఫిబ్రవరి 2025




# అవినీతి నిరూపిస్తే.. మేము రాజీనామాకు సిద్ధం

ఇటీవల మాజీ ఎమ్మెల్యే సండ్ర సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కుటుంబం పై అవినీతి ఆరోపణలు చేయడంతో మట్టా ఫ్యామిలీ అవినీతి నిరూపించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో నాయకులు ఎక్కడ గొడవ పడతారని ముందస్తుగా ఇరువురిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. పోలీస్ స్టేషన్లో అనుచిత వ్యాఖ్యలు చేసి,అవినీతి చేసింది సండ్ర అతను అరెస్టు చేయాలంటూ కాంగ్రెస్ నాయకులు ధర్నాకు దిగారు.





## మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య తల్లి కి ఘన నివాళ్లు

మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దామల్ల సర్వయ్య ,మాతృమూర్తి అయినా దామల్ల వెంకమ్మ దశదిన కర్మల్లో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మరియు రాష్ట్ర మాల మానాడు నాయకులు జాతీయ మాలమహానాడు నాయకులు హాజరై వెంకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం..



## ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



# లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ

**జహీరాబాద్**

ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు మరియు కార్యవర్గం మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకనడప్పు సద్దిగట్టు కొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షాన పిలుపునివ్వడం జరిగింది.

**డప్పుల దాతలు**

కె మానయ్య గౌడ్,నామకిరణ్ వైశ్య (నామ సుభద్రమ్మ ట్రస్ట్ ),ప్రవీణ్ కుమార్ లింగాయత్,బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం యిర్మియా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, బెన్నీ లు ఇట్టి కార్యక్రమంలో రాం చందర్ యం ఇ ఎఫ్ అధ్యక్షులు. ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ ఇంచార్జి, నవీన్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జైరాజ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, ఎం రత్నం ఎంజేఫ్ జిల్లా నాయకులు,పద్మారావు యం



ఎస్ పి జిల్లా సహాయ కార్యదర్శి, కోహిర్, ఝురాసంగం, జహీరాబాద్ మండల అధ్యక్షులు,బి రవికుమార్, మైకల్,టింకు, ఎమ్మార్పీఎస్ నాయకులు సుకుమార్, సుదీష్ కుమార్, శ్రీనివాస్, సునీల్, రాజు, సురేష్, రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్, దాస్, రాజేందర్, బబ్లు, బాబు, మొచ్చి సంఘం నాయకులు జనార్ధన్, విల్సన్, రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో

# వసంత పంచమి వేడుకలు

**జహీరాబాద్**

నియోజకవర్గ పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశా లలో ఘనంగా వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షటబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ 108 శివయోగి శివాచార్య మహా స్వామి విచ్చే శారు. ముఖ్యవక్తగా మహేష్ స్వామి ప్రముఖ లెక్చరర్ విచ్చేసి వసంత పంచమి యొక్క విశిష్టత తెలియజేస్తూ జీవితంలో మొట్టమొదటిసారి బుడిబుడి అడుగులతో పాఠశాలకు విచ్చేస్తున్నటు వంటి వారికి అక్షర శ్రీకారం చేస్తున్న శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాల 16 మందితో ప్రారంభమై నేడు 400 మంది పై చిలుకలు విద్యార్థులు ఉండడం మాణిక్ ప్రభు పాఠశాల సంస్కారం సంస్కృతి ప్రతిభంబిస్తూ విద్యను అందించడం చాలా అభినందనీయమని అన్నారు. అలాగే శివయోగి శివాచార్య మహా స్వామి మాట్లాడుతూ మాఘమాసం పెడుతూనే వచ్చే తొలి పండుగ వసంత పంచమి. వసంత ఋతువు ఆరంభంలో వచ్చే వసంత పంచమి రోజు చదువుల తల్లి సరస్వతి దేవి ఆరాధనకు శ్రేష్ట మైనది. సరస్వతీ దేవి ఆశీస్సులు ఉన్న వారి జీవితాల్లో అజ్ఞానమనే చీకట్లు తొలగిపోయి జ్ఞానమనే వెలుగులు నిండుతాయని నమ్మకం. అందుకే వసంత పంచమి రోజున సంగీతం, కళల దేవత, విద్యా దేవత అయిన సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వసంత పంచమి రోజు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేసి వారి విద్యాభ్యాసం మొదలుపెడితే వారు ఉన్నత విద్యా వంతులు అవుతారనే నమ్మకంతో ఈ రోజున చిన్న పిల్లలకు ఆ సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహిస్తారు. అని తెలియజేస్తూ మాణిక్ ప్రభు పాఠశాల ఇంతఘనంగా నిర్ణయించి నటువంటి అక్షరాభ్యాస కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు సోమా అనిల్ పలకలను బహుకరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నేడు పాఠశాలలో అక్షరా భ్యాస కార్యక్రమానికి సుమారుగా 100 మంది చేత అక్షర




శ్రీకర కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య పాఠశాల అధ్యక్షులు ఎంపల్లి మల్లికార్జున్ ఉపాధ్యాయ బృందం పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# జగత్ విజేత టీం ఇండియాకు మంత్రి పొంగులేటి అభినందనలు

**-ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన  ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.  ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

# మిలిటరీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి ఫిబ్రవరి2 ప్రజా జ్యోతి.

పట్టణంలోని శ్రీనివాస టాకీస్ రోడ్ లో మట్టా అశోక్,వారి అల్లుడు రవి ఆధ్వర్యంలో మిలిటరీ ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. ఈ రెస్టారెంట్ నుసత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగం పైనే ఆధారపడకుండా,స్వశక్తిగా వ్యాపారం చేసుకుంటూ జీవితాన్ని నిలబెట్టుకోవాలని, ప్రజలకు మెరుగైన ఆహారం అందించి ఉత్తమ పేరు సంపాదించుకోవాలని అని అన్నారు. మంచి పేరు రావడం వలన బిజినెస్ అదే అభివృద్ధి చెందుతుందని సూచించారు. వ్యాపారం పెట్టుకోవడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు.

# అవినీతి నిరూపిస్తే మేము రాజీనామాకు సిద్ధం

**-నిరూపించ లేకుంటే రాజకీయాల నుండి వైదొలుగుతావా  సండ్ర కు మట్టా సవాల్.**

సత్తుపల్లి ఫిబ్రవరి2 ప్రజా జ్యోతి.





ఇటీవల మాజీ ఎమ్మెల్యే సండ్ర సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ కుటుంబం పై అవినీతి ఆరోపణలు చేయడంతో మట్టా ఫ్యామిలీ అవినీతి నిరూపించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు వచ్చి నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలో నాయకులు ఎక్కడ గొడవ పడతారని ముందస్తుగా ఇరువురిని స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. పోలీస్ స్టేషన్లో అనుచిత వ్యాఖ్యలు చేసి,అవినీతి చేసింది సండ్ర అతను అరెస్టు చేయాలంటూ కాంగ్రెస్ నాయకులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా డాక్టర్ దయానంద్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మసిపూసి మారేడుగా చేసింది సండ్ర అని,అభివృద్ధి అంటే ఏమిటో చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వము అని, 15 సంవత్సరాలు పరిపాలించారు ప్రజలకి అభివృద్ధి చేసింది ఏమిటి అని అన్నారు. ఓట్లు కోసం ఉత్తిత్తి శిలాఫలకాలు ఏర్పాటు చేసి అభివృద్ధికి ఆటంకపడ్డారని ప్రజలను మాయ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం 14 నెలలు మాత్రమే అయినా ఎంత అభివృద్ధి చేశామని, ప్రజలు నీవు వద్దని నిన్ను ఓడించి ఇంటికి పంపించారు, ప్రజల్లో, నియోజకవర్గంలో నీ ఉనికి కోల్పోతున్నవని, ఓరవలేక దిగజారుడు మాటలు మాట్లాడుతున్నావని అన్నారు. మట్టా కుటుంబం అవినీతి చేస్తే ఆరోపించు మేము రాజకీయానికి రాజీనామా చేస్తామని, నిరూపించ లేకుంటే నీవు పూర్తిగా రాజకీయాలకు వైదొలుగుతావా అని మట్టా సవాల్ విసిరారు. నీ ప్రభుత్వ హయాంలో మద్యం,ఇసుక,గంజాయి బెట్టింగులు రాజకీయ స్వలాభం కోసం సంపాదించింది నీవు,మా పరిపాలన ఎక్కడ అవినీతి లేదు జరగనీయం. దిగజారుడు మాటలు అంటే ఊరుకోం తగిన బుద్ధి చెబుతాము.ప్రజల మమ్మల్ని కావాలని గెలిపించుకున్నారు వారికి అండగా ఉంటామని సండ్రను హెచ్చరించారు. ఆయన వెంట వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల పట్టణ అధ్యక్షులు శివవేణు, గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ, గఫార్,చారి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,గండ్ర విజయసారధి రెడ్డి,ఆంగోతు రామారావు, నారాయణవరపు శ్రీనివాసరావు,భరత్, యూనిస్, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గోళ్లపాడులో స్వామివారి ప్రతిష్ఠ వేడుకకు. రూ. 50 వేలు పంపిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**-ఆలయ కమిటీ బాధ్యులకు అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్**

పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి



ఖమ్మం రూరల్ మండల పరిధిలోని గోళ్ళపాడు గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వే%శీ%కటేశ్వర స్వామి  వారి ప్రతిష్ఠ మహెూత్సవం ఈనెల 03న నిర్వహించనుండగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. అపార దైవ భక్తితో, ఆధ్యాత్మిక చింతనతో రూ. 50 వేలు పంపారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం ఆ నగదును అందజేశారు. అలాగే తన వంతుగా రూ. 20 వేలను ఆ స్వామివారి సేవ కోసం అందజేసి తన భక్తి భావాన్ని చాటుకున్నారు.  ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్నారని అయినప్పటికీ తన ద్వారా స్వామి వారి ప్రతిష్ఠ మహెూత్సవం కోసం ఈ మేరకు నగదు పంపినట్లు తెలిపారు. ఆ దేవుడి కటాక్షం ప్రజలపై సదా ఉండాలని ఈ దైవకార్యం ఫలప్రదం కావాలని ఎంపీ గారు ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు ఖమ్మం ఎంపీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోడ వెంకన్న గారు మద్ది కిషోర్ రెడ్డి, పోలేపల్లి మాజీ సర్పంచ్ కూర్మా రావు, తనగంపాడు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీను, ఎం వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామయ్య, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, నాయకులు పాపా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంతులు నాయక్.. పలువురు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ దామాల సర్వయ్య తల్లి కి ఘన నివాళ్లు

**-దామల్ల వెంకమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే లు , ప్రముఖ నాయకులు ఘన్నంగా నివాళ్లు.**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి







మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దామల్ల సర్వయ్య ,మాతృమూర్తి అయినా దామల్ల వెంకమ్మ దశదిన కర్మల్లో పాల్గొన్న చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకట్ స్వామి మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మరియు రాష్ట్ర మాల మానాడు నాయకులు జాతీయ మాలమహానాడు నాయకులు హాజరై వెంకమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారిని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు . ఎమ్మెల్యే లు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ,కేఆర్ నాగరాజు . కుటుంబ సభ్యులు సర్వయ్య, వెంకన్న, రామారావు,సత్యం,లకు ధైర్యం కల్పించి న మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య దింగాంభర్ కంభ్లీ,బూర్గుల వెంకటేశ్వర్లు రమేష మహర్షి లక్ష్మీనారాయణ శంకరయ్య వివిధ కొప్పుల రమేష్, దేవయ్య , రాఘవేంద్ర, జర్నలిస్ట్ ఖదీర్, రమేష్, ముత్యం, వేణు, వెంకన్న, మధు, మాదుగుల్రశీను, దయనాథ్, రాజశేఖర్, బాబూరావు, కిషన్, రాంచందర్, తాళ్లపల్లి రవి, హాసన్, వెంకటేశ్వర్లు, రవి, జాకబ్, జయపాల్ ,డాక్టర్ శేషగిరి డాక్టర్ కృష్ణారావు, కనకయ్య, బలరాజ్, ముర్లికృష్ణ ,కిరణ్ ,సుధాకర్, వరద నర్సింహరావు, సైకాలజిస్ట్ శ్రీనువాస్,రావూరి శ్రీను,చంద్రం, జిల్లాల నుండి విచ్చేసిన మాల మహానాడు కన్వీనర్లు , మరియు జిల్లా కన్వీనర్లు ,మండల కన్వీనర్లు ,మరియు వివిధ కుల సంఘాల నాయకులు , బహుజన్ సమాజ్ పార్టీ ,ప్రజా సంఘాల నాయకులు ప్రముఖ డాక్టర్స్ , పార్టీల నాయకులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొని వెంకమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు తదితర రాష్ట్ర , జిల్లా ,మండల నాయకులు పాల్గొన్నారు.

---

# మన రాష్ట్రానికి ఏం ఇచ్చింది బీజేపీ

**-బీజేపీ నేతలది మేకపోతు గాంభీర్యం.**
**-కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర. అంజయ్య .**

పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి

దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే బీహార్ మాత్రమేనోయ్ అన్నట్లుగా ఉంది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్.. ఇంత లూస్.లాస్ బడ్జెట్ ఎప్పుడు చూడలేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య దుయ్యబట్టారు. దేశంలోనే జీఎస్టీ లో ప్రథమ, జీడీపీలో 17స్థానంలో ఉన్న తెలంగాణకు బడ్జెట్ లో స్థానం ఎంత కేటాయించారో బీజేపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏం ఇచ్చారు తెలంగాణ రాష్ట్రానికి. గుండు సున్నా తప్పా.. ఇది తెలంగాణ బీజేపీ నేతల వైఫల్యం కదా..? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుదన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు. బీహార్, ఢిల్లీకి తప్ప ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం, ఎన్నికల కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు..కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్లు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు.పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ సమాధానం చెప్పాలి. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు.



నిధులు రావడం లేదు, మాట్లాడండి అని బీజేపీ నేతలు అడగండి అంటే.. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీ నేతలు మాట్లాడితే మీ పథకాలకు ఇందిరమ్మ పేరు పెడుతున్నారు..అందుకే నిధులు ఇవ్వమని కేంద్ర మంత్రులు అనడం సమాజానికే సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి ఉందా.? మీకు బానిసలుగా ఉంటే పథకాలు ఇస్తారా.? కాంగ్రెస్ హయంలో బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఇలాగే చేసిందా.? ఇందిరమ్మ పరిపాలన 50ఏళ్ళ పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఇప్పటి బీజేపీ ప్రభుత్వంలా బడ్జెట్ కేటాయిస్తే బీజేపీ దేశంలో ఉండేదా.? కాంగ్రెస్ ప్రభుత్వానికి, బీజేపీ ప్రభుత్వానికి ఇదే తేడా అని తెలిపారు. ఇలాగే బీజేపీ వ్యవహరిస్తే కచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు.

---

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**: ఎస్సై హరిత**



కల్లూరు ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ పై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ హరిత తెలియజేశారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కల్లూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి హరిత వాహనదారులకు,విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యంగా ఆటోడ్రైవర్లకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్,సీట్ బెల్ట్ లు ధరించి వాహనాలను నడపాలని కోరారు.ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు.పోలీస్ శాఖతో పాటు ప్రజలతో నిరంతరం ప్రత్యక్షంగా సంబంధం కలిగి ఉండేది ఆటో డ్రైవర్లు మాత్రమే అని అన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి బాధ్యత గల పౌరులుగా మెలగాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మాజీ ఎంపీ నామ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సత్తుపల్లి మండలం మరియు టౌన్ బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి కారణం లేకుండా పోలీసులు నిర్బంధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఆదివారం ఉదయం నుండి అనేకమంది నాయకులను హఠాత్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే నేతలను అకారణంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడం తగదన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, నిర్బంధంలో ఉన్న నేతలను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీ నామ డిమాండ్ చేశారు.

# కలయిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

కలయిక వాకర్స్ క్లబ్ అన్నదాన కమిటీ చైర్మన్, మాజీ మధిర పట్టణ వైస్ చైర్మన్, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కార్యదర్శి డోకుపర్తి సత్యంబాబు జన్మదిన వేడుకలు ఉదయం వాకింగ్లో పలగాని వెంచర్లో కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల్ల బాలకోటేశ్వరరావులి, క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ సభ్యులు అందరూ డోకుపర్తి సత్యం బాబుకి శుభాకాంక్షలు తెలియజేశారు, క్లబ్ గౌరవ అధ్యక్షులు వేమూరి సునీల్ కుమార్, దిరిశాల జగన్మోహన్ రావులి సత్యం బాబు గురించి క్లబ్ సభ్యులకు తెలియజేసి వారు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీవీ రెడ్డి, కోన జగదీష్, పరాంకుశం శ్రీనివాసరావు, గాలి ప్రసాద్, కటికల సీతారామరెడ్డి, చెంద్యాల కోటేశ్వరరావు, మైలవరపు భద్రం, చిన్నం శ్రీనివాసరావు, బాబు, అప్పన లక్ష్మీనారాయణ, రవి, రవికిరణ్, గడ్డమణుగు భద్రం, వనమా పూర్ణచంద్రరావు, వంగూరి గోపి, తమ్మారపు శ్రీనివాసరావు, నాగుబండి వంశీ, కాజా శ్రీనివాసరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీనివాసరావు, మైలవరపు కృష్ణ, నాళ్ల గోపాలరావులి తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వృధా ఖర్చులు వద్దు - పేద లుకు సహాయం చేయండి

-యూనియన్ బ్యాంక్ మేనేజర్ రామ కృష్ణా

- తన కుమార్తె పుట్టినరోజు దుప్పట్లు పంపిణి





మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

ఆదివారం ఉదయం మధిర టౌన్ లో అజాద్ రోడ్డు లో ప్రముఖ సామజిక సేవకులు (మధిర ఆశ మిత్ర )లంకా కొండ య్య గృహ ప్రాంగణం లో మధిర యూనియన్ బ్యాంక్ మేనజర్ చిన్నాల రామ కృష్ణా ఆశా దంపతులకుమార్తె ధన్షిక పుట్టినరోజు సందర్బంగా లంకా కొండ య్య ఏర్పాటు చేసిన నిరుపేద లు మరియు దీర్ఘ కలికాఅనారోగ్యబాధితుల కూ నూతన దుప్పట్లు 20మందికి చేతులు మీద గా అందజేసినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడు తూ పుట్టినరోజు అనవసరం మైన వృధా ఖర్చులు పెట్టె బదులు ఇలా కడుపేదలు విఖలాంగులు కూ వృద్దులు కూ ఏదో విధంగా సహాయం చేయటం భగవంతుడు కూ సేవా చేసినట్లే అని ప్రతి వక్కరు మానవ సేవా మాధవ సేవా గా భావించి ఎదుటి మనిషికి సహాయం చేయటం ముందుకు రావాలి అని చూసించి నారు మరియు లంకా కొండ య్య అనేక మంది పేద, అనారోగ్యం బాధితుల కూ సేవలు అందించిటం హర్శించ దగ్గ విషయం అని వారు తెలియ పరచినారు ఈ కార్యక్రమం లో లంకా సేవా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగత్ విజేత టీం ఇండియాకు కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల

## యువజన విభాగం యూత్ కాంగ్రెస్ సభ్యుడు మొహమ్మద్ రఫీ అభినందనలు

-ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస

పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి







మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం, యూత్ కాంగ్రెస్ సభ్యుడు, వాయిస్ ఆఫ్ పీపుల్ వాట్సప్ గ్రూప్ రూపకర్త మొహమ్మద్ రఫీ అభినందనలు తెలిపారు. ఇండియాకు ప్రపంచ కప్ అందించిన గొంగడి త్రిష. అండర్ -19 ఉమెన్స్ ప్రపంచ కప్ లో 19 ఏళ్ల తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష సంచలనం సృష్టించారు. 7 మ్యాచుల్లో 309 పరుగులు చేసి భారత్ ప్రపంచ కప్ గెలవడంలో కీలకపాత్ర పోషించారు. ఇందులో ఒక సెంచరీ కూడా ఉంది. బౌలింగ్ లోనూ సత్తా చాటి 7 వికెట్లు తీశారు. భద్రాచలంకు చెందిన త్రిష ఈ ప్రపంచ కప్ లో ఓపెనర్ గా వచ్చి అన్ని మ్యాచుల్లో కలిపి 4, 27, 49, 110, 44 పరుగులు చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

# ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి



పాలేరునియోజకవర్గంలోకూసుమంచిమండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు 1988 - 89 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ బాణాల కోటిరెడ్డి అధ్యక్షతన సమ్మేళనం 36 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఈరోజు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ముందుగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రాజయ్య , బుచ్చయ్య , శేఖర్ రెడ్డి , శ్రీనివాస బట్టార్, విజయ శ్రీ మేడం, దేవదానం ఉపాధ్యాయులచే జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన అబ్ ఖాన్ , వెంకటేశ్వరరావు , తారకాచారి, ఆనాడు తమ తోటి విద్యార్థులైన సత్యనారాయణ, హరి ప్రసాద్, అశోక్, గోపయ్య, వీరయ్య, సత్యనారాయణ మరణించడంతో వారికి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వివిధ ప్రాంతాలలో ఉన్న పూర్వ విద్యార్థులు తమ పరిచయ కార్యక్రమాన్ని చేసుకుని తమ అధ్యాపకులను గౌరవంగా జ్ఞాపికలు శాలువాలతో సత్కరించుకున్నారు. భోజన కార్యక్రమాల అనంతరం చదువుకునే రోజులలో తమకు జరిగిన అనుభవాలను చిన్ననాటి జ్ఞాపకాలను అధ్యాపకులు, తమ తోటి సహచరులతో పంచుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరికి 1989వ సంవత్సరము ప్రత్యేక జ్ఞాపికను ఇచ్చి ఒకరినొకరు ఆలింగనం చేసుకొని తమ యొక్క తీపి జ్ఞాపకాలను 36 సంవత్సరాల తర్వాత ఇప్పటి అనుభవాలను చర్చ చేసుకొని ఆనంద బాష్పాల మధ్య తమ యొక్క పూర్వ విద్యార్థుల ఆత్మా సమ్మేళన వీడ్కోలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఆనందంగా చేసుకోవడానికి నిర్వాహకులుగా సహకరించిన వడ్డే పోయిన వెంకయ్య, రవీందర్ రెడ్డి, నిమ్మరబోయిన నాగేశ్వరరావు, టి కిరణ్ కుమార్, బానోతు హర్జా, నాయక్, కాంపెల్లి నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. మరల రెండు సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుందామని తీర్మానం వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భవాని, కరుణ శ్రీ, మోదుగు వీరభద్రం, టి రవికుమార్, ఉల్లోజు వెంకటస్వామి, పేరుతో పాటుగా 41 మంది పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన సైదులు నాయక్

తల్లాడ(వైరా), ఫిబ్రవరి 2 (ప్రజా జ్యోతి న్యూస్):



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కొనిజర్ల మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నేత బాధావత్ సైదులు నాయక్ కలిశారు. ఆదివారం వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో భట్టి విక్రమార్క సోదరిని వర్ధంతికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సైదులు నాయక్ కార్యక్రమానికి హాజరై ఆయన స్థూపము వద్ద నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎంతో కలిసి అభివృద్ధి సంక్షేమ పథకాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొనకంచి జోసెఫ్, యామల శ్రీకాంత్, పోతురాజు ప్రసాద్, పోతురాజు సురేష్ బాబు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామలక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## శీనన్నకు శుభాకాంక్షలు

# కూసుమంచి లో ఘనంగా భీమి రెడ్డి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు

**పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి**

చిన్న బాస్ బీఎస్ఆర్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు . కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి (శీనన్న) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్ తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నా పుట్టిన రోజు వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఉదయం రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీర్వాదం పొందానని, ఆయన తో పాటు ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వాదించారని అన్నారు. మీరందరు నాపై ప్రేమను ఉంచి నేరుగా కొందరు, ఫోన్ చేసి కొందరు నాయకులు శుభాకాంక్షలు తెలియజేయడం చాలా సంతోషకరమని అన్నారు. మీ రుణం తీరలేనిది, మీ అందరికి రుణపడి ఉంటానని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తోనే మా జీవితం ఉంటుందని, ఆయన మాటే మాకు శాసనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలందరు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలతో పార్టీ బలోపేతం కోసం మనమంతా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మొహమ్మద్ హాఫీజుద్దీన్, బజ్జూరి వెంకట్ రెడ్డి, పెంద్ర అంజయ్య, కంచర్ల జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునిగంటి రాములు , మండల నాయకులు బానోత్ రవికుమార్, బెజవాడ శ్రీకాంత్, జర్పుల సురేష్, చాట్ల సత్యనారాయణ, కొండా మహిపాల్, మునగంటి రాములు, వీరారెడ్డి, సైదా నాయక్, పవన్ రెడ్డి , హలావత్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.








# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ వాటా శూన్యం

- కాంగ్రెస్ శ్రేణుల నిరసన
- నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు.
- తెలంగాణపై సవతి ప్రేమ చూపిస్తున్న బిజెపి.
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత.

**కల్లూరు ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):**


పట్టణ కేంద్రంలోని ప్రధాన రహదారి కూడలి నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద కల్లూరు మండలం కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణకు జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను కేటాయించి తెలంగాణ ప్రజలను ఆదుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటులో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 8వ సారి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వర్గాలను, పెట్టుబడిదారు వర్గాలను,మెప్పిస్తూ మధ్యతరగతి వర్గాలను ఊరిస్తూ, మసిబూసి మారేడు కాయగా మార్చిన బడ్జెట్ అని మౌలిక సమస్యలను, పేదలను, నిరుద్యోగులను వంచించిన బడ్జెట్ అని, అధిక ధరలను, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయలేని బడ్జెట్ అని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ నాయకులు చందర్రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో బీహార్ కు వరాలు కురిపించి,తెలంగాణ తదితర రాష్ట్రాలకు మొండి చేయి చూపించిన బడ్జెట్ ప్రతిపక్ష రాష్ట్రాలకు సవతి తల్లి ప్రేమను చూపించి,మధ్యతరగతి ఉద్యోగులకు ఆదాయ పరిమితిని 12 లక్షల దాకా పెంచామని ,గొప్పగా ప్రచారం చేసుకుంటున్నదనీ, జీఎస్టీ పేరు మీద విపరీత బాదుడు, బాదుతూ వినియోగ వస్తువులన్నింటినీ ధరలు పెంచి వేశారు.ఆఖరికి పాప్ కార్న్ ను కూడా వదిలిపెట్టలేదని మండిపడ్డారు.పెట్రోల్ డీజిల్ మీద అత్యధిక టాక్సు వసూలు చేసి అల్పాదాయ, మధ్యాదాయ వర్గాలను విపరీత దోపిడీ చేస్తున్నారు. వీటి ఫలితంగా నిత్యవసర వస్తువులు ధరలన్నీ పెరిగి ప్రజల పై భారం పడుతున్నది ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ, పెద్ద పోయిన శ్రీను, నోటి కృష్ణారెడ్డి, ఆలకుంట నరసింహారావు, కిషోర్, మోహన్ రెడ్డి, తోట సుబ్బారావు, కుక్క రానా, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.





# ఈనెల 6న పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయండి

- కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



**పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి**

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 న ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ , కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు , గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని , యాదవులు , గొర్రెల పెంపకం దారుల సమస్యలను పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు . ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది . అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని , యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి , చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు . రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని , కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని , చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో జిల్లా , రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు , సోమనబోయిన లింగయ్య , మారుతీ ఎట్టయ్య , పొదిలా సతీష్ , గోనె వెంకటనారాయణ , గజ్జి సూర్య నారాయణ , మెండెం వెంకటేశు , గొల్లన వీరభద్రం , నాగన బోయిన నాగరాజు , మాలెపు కృష్ణయ్య , బుర్ర రాధాకృష్ణ , కాశయ్య , బొల్లినేని నాగేశ్వరరావు , బట్టు మధు , మాగంటి చందర్ రావు , మాగంటి కేశవరావు , అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# బెదిరింపులకు పాల్పడుతున్న ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ పై కేసు నమోదు

## -ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షారిఫ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రభుత్వ నిభందనలకు అనుగుణంగా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ గ్రామ పరిధిలోని గుట్టల నుండి మట్టిని తరలిస్తున్న లారీ టిప్పర్లను అడ్డగించి అనుమతి లేకుండా మట్టి అక్రమంగా తరలిస్తున్నారంటూ నగరానికి చెందిన హెచ్ఎంటివి ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ అయిన మానుకొండ రవి కిరణ్ పై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షారీఫ్ తెలిపారు. జనవరి 27 న సైట్ లోకి అక్రమంగా ప్రవేశించిన రిపోర్టర్ మట్టి టిప్పర్లను అడ్డగించి మట్టిని అక్రమ రవాణా చేస్తున్నట్లు న్యూస్ చనాల్ వార్త ను ప్రచారం చేస్తానంటూ.... టిప్పర్ డ్రైవర్లను బెదిరించారని హెచ్ జి ఐ ఇ యల్ ఆర్ ఇన్ఫ్రా కంపెనీకి చెందిన సైట్ ఇన్చార్జ్ దారగాని పాపారావు ఈరోజు (ఆదివారం) ఇచ్చిన ఫిర్యాదు మేరకు రఘునాథపాలెం కేసు నమోదు చేసినట్లు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# జయ విలాసిని డెవలపర్స్ క్యాలెండర్ అండ్

## నూతన వెంచర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన బాలసాని





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

-ఆదివారం ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత కుంచపు రాంబాబు డైరెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్,నూతన వెంచర్ బ్రోచర్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మంత్రివర్యులు పొంగులేటి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బాలసాని ని దయాకర్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాబిలి హోమ్స్ పార్ట్నర్ సైదులు, సీనియర్ డైరెక్టర్ కొండయ్య, అనంతరాములు , విజయేందర్, సునీల్ కుమార్, అంబాల వెంకటేశ్వర్లు, రామారావు ,రెడ్డి, రవి ,సురేందర్, రాజు, కాజా, శ్రీకాంత్, ఉమా, శంకర్, కిట్టు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు, ఊడుగు రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# సిపిఎంభద్రయ్యకినివాళులు అర్పించిన

## మంత్రి పొంగులేటి





కల్లూరు,ఫిబ్రవరి 02(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని ఉమ్మడి ఎర్రబోయినపల్లి మాజీ సర్పంచ్ మాటూరి భద్రయ్య అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం భద్రయ్య నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జిల్లా టెలిఫోన్ అడ్వైజరి డైరెక్టర్ యాసా వెంకటేశ్వరరావు, కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పేదల్ని ముంచే బడ్జెట్-కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్

-మండల కేంద్రంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం
-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్.
-మండల కేంద్రంలో బడ్జెట్ ప్రతులు దగ్ధం.

పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి





పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదరికాన్ని కాదు పేదల్ని ముంచే బడ్జెట్ లా ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలోని యడవల్లి పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్ గా, పేదలకు, మధ్యతరగతికి వ్యతిరేకంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్లో వ్యవసాయ రంగాన్ని కుదేలు చేసే విధంగా ఉందని వ్యవసారంగంపై రైతులపై ,తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతుందని, వికసిత భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో కార్పొరేట్ శక్తులకు మినహాయించి అన్ని వర్గాలను విస్మరించిందని స్పష్టం చేశారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత ఏడాది కేటాయించిన రూ .86 కోట్లను మాత్రమే మళ్ళీ ఈ బడ్జెట్లో చూపించారని విమర్శించారు. ఆహార భద్రతలకు గత సంవత్సరం బడ్జెట్లో రూ .2.75 లక్షల కోట్లు కేటాయించగా, ఈ బడ్జెట్లో రూ .2.4 లక్షల కోట్లకు కుదించటం దుర్మార్గమైన చర్యగా ఆయన విమర్శించారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో కంటే కుదించిందని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టానికి గత బడ్జెట్లో కేటాయించిన దానికంటే ఈ సంవత్సరం ఇంకా కుదిరించిందని, ఎస్సీ ,ఎస్టీ, సబ్ ప్లాన్ కేటాయింపుల్లో, సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిపులు, రియింబర్స్ మెంట్,సామాజిక పింఛన్లు, అంగన్వాడి కేంద్రాలకు, నిధులు కేటాయింపులు వంటి వాటి ఊసే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### బడ్జెట్ ప్రతులు దగ్ధం.

మండల కమిటీ సమావేశానంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను నిరసిస్తూ మండల కేంద్రంలో సూర్యాపేట- ఖమ్మం రహదారిపై కేంద్ర బడ్జెట్ ప్రతులను(కాఫీలు) దగ్ధం చేశారు. యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, డివిజన్ కమిటీ సభ్యులు మల్లెల సన్మంతరావు, బిక్కసాని గంగాధర్,శీలం గురుమూర్తి, మండల కమిటీ సభ్యులు, రాధాకృష్ణ,కర్ణ బాబు,గన్యనాయక్, వీరారెడ్డి, వెంగళరావు, నరసింహ, వెంకటయ్య, ఎస్క. బాబు,జవ్వాజి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సండ్ర ని విమర్శిస్తే చూస్తూ ఊర్కోం- బిఅర్ఎస్ నాయకులు

-సండ్ర ని విమర్శించే స్థాయి,హక్కు మీకు లేదు
-సండ్ర హాయంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శం
-గుమ్మడికాయల దొంగంటే మీరెందుకు భుజాలు తడుము కుంటున్నారు...!
-నియోజకవర్గంలో మీ పాలన పై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు

కల్లూరు ఫిబ్రవరి 2(ప్రజా జ్యోతి):







కల్లూరు పట్టణంలో జరిగిన బి ఆర్ ఎస్ మండల పార్టీ అత్యవసర విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బి అర్ ఎస్ మండల సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు,ఏఎంసీ వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు,మాజీ జెడ్పీటీసీ మేకల కృష్ణ,మండల కో ఆప్షన్ షేక్ కమ్లి సర్పంచ్ రావి.సూర్యనారాయణ,నందిగాం ప్రసాద్ లు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలో జరిగిన ఒక సభలో డి ట్యాక్స్ మీద మాట్లాడారని దానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు తనకు తాను అన్వయించుకొని ఏదో ఇబ్బంది కలిగిందని రాద్ధాంతం చేయటం తగదని వారు విమర్శించారు.సండ్ర మాటలకు గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకొన్నట్టుందని,నియోజవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వారి తో ఇష్ట రితిన ప్రెస్ మీట్ లు పెట్టించి, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అయిన సండ్రా ని విమర్శించటం సిగ్గుచేటని,దీన్ని బట్టే అర్థమవుతుంది వారికి ఎంత అవగాహన ఉందోనని ఎద్దేవా చేశారు.గెలిచినా మొదటి నెలలోనే ఎప్పుడూ లేని విధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో కోడి పందాలు నిర్వహించటానికి సన్నహాలు చేశారని,అది తెలుసుకొని జిల్లా మంత్రి ఒకరు చివాట్లు పెట్టిన సంగతి ప్రజలు మరిచిపోలేదని అన్నారు.అదేవిధంగా నిన్న సత్తుపల్లిలో జరిగిన ప్రెస్ మీట్ లో అంబేద్కర్ సెంటర్ కొచ్చి నిరూపించమని సవాలు చేసి, తెల్లారేసరికి బిఆర్ఎస్ పార్టీ నాయకులును దౌర్జన్యంగా అక్రమంగా అరెస్టులు చేసి, నియోజకవర్గ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయడం తగదని, మీరు రాయలసీమ సంస్కృతిని సత్తుపల్లి నియోజకవర్గంలోకి చూపించడం తగదని విమర్శించారు.అదే విధంగా మీపై ఇటీవల ఒక పత్రికలో వచ్చిన వార్త ను రాసిన విలేకరుని అనుచరులు బెదిరించడం తగునా అని అన్నారు.గతంలో ఇక్కడ పరిపాలించిన ఏ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఈ విధంగా వ్యవహరించలేదని దుయ్య బట్టారు.డి టాక్స్ మీద కలవర పడుతున్న మీరు,ప్రభుత్వంలో పనులు జరగాలంటే లూప్ లైన్స్ ను నిర్మించి పనులు చక్కబెట్టడం నిజం కాదా! కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం దృష్టికి వెళ్లి,మందలించారనే విషయం నియోజకవర్గ ప్రజలే గుసగుసలాడుతున్నరన్న విషయం మరువద్దు.సండ్ర హయాంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా నిలిచిందని గుర్తు చేశారు. ఇందుకు సాక్షాత్తు ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీలో ప్రస్తావించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.సత్తుపల్లి నియోజకవర్గం పరువు ప్రతిష్టలను మీ చర్యలతో దిగజారుస్తున్నారన్న విషియం ఇకనైనా గుర్తెరగడం మంచిది. మాజీ సండ్ర నీ విమర్శించే నైతిక అర్హత మీకు లేదని,ఎవరెంటో ప్రజలు ఇప్పటికే గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్ద బోయిన మల్లేశ్వరరావు, కొరకొప్పు ప్రసాద్,ఎస్సీ సెల్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, ఉబ్బన్న వెంకటరత్నం,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ రావుఫ్,నాయకులు అజ్మీర జమలయ్య,పాలడుగు శంకర్రావు, సోషల్ మీడియా ప్రతినిధి సిహెచ్ కిరణ్ కుమార్,రామవరపు ప్రసాద్, మాజీ సర్పంచ్ లు కుక్క అంజన్ రావు,బండి నరసింహారావు, చారుగుండ్ల సందీప్, మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు, దార్ల నరసింహారావు,ఖమ్మంపాటి రమేష్,ఎనుముల రాంబాబు, గుండ్ల కోటేశ్వరరావు,వాసిని నారాయణరావు,పిచ్చిరెడ్డి ఎస్టీ సెల్ నాయకులు భానొత్ కృష్ణ (నేపాల్), బానోతు లక్ష్మణ్,బీసీ సెల్ నాయకులు ఎనుముల కోటి, ఎనుముల.శివ,చారి,శ్రీను,ఇజ్జగాని సురేష్,శ్రీను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఉషోదయ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మధిర ఆర్ సి ప్రజా జ్యోతి



మధిర సమీపంలోని దెందుకూరు రోడ్డులో ఎ వన్ రెస్టారంట్ హాల్లో మధిర ఉషోదయ కాన్వెంట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కాన్వెంట్ లో 4 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులంతా హాజరు అయి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కాన్వెంట్ లో చదివి నేడు పలు రంగాల్లో స్థిరపడిన విద్యార్థులంతా కార్యక్రమానికి తరలివచ్చారు. అందరి ఆత్మీయ పలకరింపులతో సందడి వాతావరణము నెలకొంది. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఆటపాటలతో సందడి చేశారు. ఆనాటి గురువులైన కరివేద వెంకటేశ్వరరావు, బూసా కోటేశ్వరరావు, ఎడ్లపల్లి శ్రీనివాసరావు, కొలగాని శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావులను, విద్యార్థులంత ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చావా రాధాకృష్ణ, కట్టా ఉమా కాంత్,చావా వేణు, జె శ్రీను, మట్టూరు కిరణ్, షేక్ షాహిన్ పాషా, బన్ను, బి సింధు ప్రియా, ముమ్వా విజయశ్రీ సుభాషిని, చంద్రిక, ధనలక్ష్మి, ఉమాకాంత్, పివిఎస్ రామకృష్ణ, విజయ్ జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వవిద్యార్డుల సమ్మేళనం

పాలేరుఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి



2000 -2001 సంవత్సరంలో పాలేరు క్రాంతి విద్యామందిర్ లో 10 వ తరగతి చదివిన విద్యార్థులు 25 ఏండ్ల తరువాత కూసుమంచి లోని ఒక ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమం లో కలుసుకొని అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా వివిధ రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు తమ జ్ఞాపకాలు భావాలను ఒకరితో ఒకరు పంచుకొని అట పాటలతో ఉల్లాసంగా గడిపారు ఈకార్యక్రమంలో క్రాంతి విద్యామందిర్ కరస్పాండెంట్ సాయిని వెంకన్న ఉపాధ్యాయులు మొహమ్మద్ నజిరుద్దిన్ , మంద విష్ణుమూర్తి, దాసోజు వెంకటాచారి, జనార్ధన్, వెంకన్న, సైదులు మరియు విద్యార్థులు గోపేరాము, కిరణ్, నాగాచారి, రజిత, వేద, రమాదేవి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

# 37 ఏళ్ళ తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు




**-స్నేహానికన్న మిన్న లోకాన లేదురా**

**-చిన్ననాటి సంగతులు చెప్పుకొని మురిసిపోయిన పూర్వ విద్యార్థులు**

**-పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు**

పాలేరు ఫిబ్రవరి 02 ప్రజా జ్యోతి

కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988 -89 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు 37 ఏళ్ళ తర్వాత ఒకచోట కలిశారు. ఆదివారం వీరి ఆత్మీయ కలయికకు కూసుమంచి పాత జిల్లా పరిషత్ హై స్కూల్ వేదికగా మారింది. ఆదివారం ఈ పూర్వ విద్యార్థులను కొండా నరసయ్య, మాదాసు ఉపేందర్ రావు, నలగాటి ప్రసన్న రాజ్, బండారుపల్లి శ్రీనివాసరావు లు కలిసి ఒక చోట కలిపారు. అనంతరం 37 సంవత్సరాల తర్వాత కలిసిన వీళ్ళు ఒక్కసారిగా తమ చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజుల్లో ఎలా ఉండేవారు ఎలాంటి పేర్లతో పిలుచుకునే వారు వారు చేసిన తుంటరి పనులు వంటివి చెప్పుకొని మురిసిపోయారు. ఆనాడు చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులతో తిన్న దెబ్బలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎవరెవరు ఏం చేస్తున్నారు చెప్పుకున్నారు. తమ కుటుంబాలను పరిచయం చేసుకున్నారు. 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరి ముఖంలో ఎంతో ఆనందం సంతోషం కనిపించింది. ఈ కలయిక తమలోని ఎంతో ఆనందం ఆత్మస్థైర్యం నింపిందని ఒకరికొకరు అలింగనం చేసుకుని చెప్పుకున్నారు. తపన ఒకచోట కలిపిన పూర్వ మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. అదేవిధంగా విద్య అభివృద్ధికి సేవా కార్యక్రమాలకు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించాలో చర్చించుకున్నారు. పూర్వ విద్యార్థుల సందడితో ఈ ప్రాంతం ఎంతో సందడిగా మారింది. ప్రధానోపాధ్యాయులు శ్రీరామారావు, ప్రధానోపాధ్యాయురాలు విశాలక్ష్మి,రమణమ్మ మాట్లాడుతూ చెడిపోని బంధం స్నేహబంధం మాత్రమేనని అది విద్యార్థి దశలోనే వెల్లివిరుస్తుందని గుర్తు చేశారు. ఆస్తులు కూడబెట్టిన రాని ఆనందం తన వద్ద చదువు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానానికి వెళితే ఆ ఉపాధ్యాయులకి కలిగే తృప్తి ఆనిర్వర్చనీయమని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.